క్లుప్తంగా

యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యం



కారంచేడులో యోగా తరగతులపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ ఉష

కారంచేడు: ప్రతిరోజూ యోగా చేయడం వలన ప్రజల్లో శారీరక, మానసిక ఆరోగ్యం, ఉల్లాసం పెరుగుతుందని కారంచేడు హోమియో డాక్టర్ ఉష అన్నారు. బుధవారం ఆమె కారంచేడు డాక్టర్ రామానాయుడు ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె సచివాలయ సిబ్బందికి యోగా తరగతులపై అవగాహన కల్పించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఉద్యోగులు మానసిక ఒత్తిడికి గురవ్వకుండా ఉండేలా ప్రతి రోజూ కొద్ది సమయం యోగాకు కేటాయించాలన్నారు. యోగాడేను పురస్కరించుకొని ప్రతి ఒక్క ఉద్యోగి కూడా ఈ యోగా యాప్‌లో నమోదు చేసుకోవాలన్నారు. మానసిక ప్రశాంతత కోసం యోగా, ఎక్సర్‌సైజ్‌లు, జాగింగ్, వాకింగ్‌లు చేసుకోవాలన్నారు. ప్రతి రోజూ ఆరోగ్య నియమాలను పాటించి ఆయుష్షును పొడిగించుకోవచ్చన్నారు. ఎంపీడీఓ కె. నేతాజీ, కార్యాలయ సూపరింటెండెంట్ బసవరాణి, ఎల్‌కే కృష్ణ పాల్గొన్నారు.

బ్యాంకు ఖాతాతో బీమా



చెక్కు అందజేస్తున్న చీఫ్ మేనేజర్

బల్లికురవ: బ్యాంకులో ఖాతా ఉన్న ప్రతి ఒక్కరూ బీమా పథకాలకు ప్రీమియం చెల్లించాలని బల్లికురవ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ఛీఫ్ మేనేజర్ కె. శీనా నాయక్ కోరారు. బుధవారం మండలంలోని కొండాయపాలెం గ్రామానికి చెందిన తన్నీరు శ్రీను ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. బ్యాంకు ఖాతాకు ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకం ఉండటంతో భార్య శాంతకు రూ.2లక్షలు చెక్కును అందజేశారు. మేనేజర్ రవీంద్రబాబు, అసిస్టెంట్ మేనేజర్లు సునీతీ గ్రేస్, బిందు మాధవి పాల్గొన్నారు.

వ్యవసాయ పనులకు సమాయత్తం



స్వర్ణలో మాట్లాడుతున్న ఏఓ సుధీర్‌బాబు

కారంచేడు: ఈ ఏడాది ఖరీఫ్ సాగుకు అవసరమైన సాగునీటి వనరులు పుష్కలంగా ఉండే అవకాశాలున్నందున అన్నదాతలు ముందస్తు వ్యవసాయ పనులకు సమాయత్తం కావాలని వ్యవసాయాధికారి కె. సుధీర్‌బాబు అన్నారు. బుధవారం స్వర్ణ రైతు సేవా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన రైతుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సంవత్సరం రుతుపవనాలతో పాటు, అల్పపీడన ప్రభావంతో ఏర్పడిన మేఘాలతో వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయన్నారు. రైతులు వెంటనే మీ సాగు భూములను సిద్ధం చేసుకోవాలన్నారు. విత్తనాల ఎంపికలో నిర్లక్ష్యంగా ఉండవద్దన్నారు. ఎంపిక చేసిన నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకొని కొనుగోలు చేసుకోవాలని తెలిపారు. కొనుగోలు చేసిన బిల్లులు సాగు చివరి వరకు దాచి ఉంచుకోవాలన్నారు. అలాగే అవకాశం ఉన్న రైతులు వెంటనే పచ్చిరొట్ట విత్తనాలైన జీలుగ కేజీ రూ 61.50లకు, జనుములు కేజీ రూ 54.50లకు అవసరమైన వారు మీ పేర్లు గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల ద్వారా నమోదు చేసుకొని పొందవచ్చన్నారు. వీటి సాగు వలన భూసారాన్ని మరింతగా పెంచుకోవచ్చని తెలిపారు. దుర్గాప్రసాద్, శారద, రైతులు పాల్గొన్నారు.



వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న హనిమిరెడ్డి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న హనిమిరెడ్డి, నాయకులు



ర్యాలీకి ముందు నడుస్తున్న పోలీసులు

హామీలు మరిస్తే ఉద్యమం

- ప్రభుత్వానికి వైఎస్సార్ సీపీ హెచ్చరిక
- విజయవంతమైన వెన్నుపోటు దినం
- స్వచ్ఛందంగా హాజరైన ప్రజలు

అద్దంకి:

ఇచ్చిన హామీలు అమలు చేయకుండా అరాచక పాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా జనం నినదించారు. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం అద్దంకిలో నిర్వహించిన వెన్నుపోటు దినం కార్యక్రమం విజయవంతం అయింది. ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ కాలనీలోని మేదరమెట్ల–నార్కెట్‌పల్లి రాష్ట్రీయ రహదారి పక్కనే ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనతరం పార్టీ శ్రేణులు అక్కడ నుంచి బంగ్లా రోడ్‌లోని అంబడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి పూలమాల వేశారు. జెండాలు చేతబూని, దుర్మార్గ పాలన నశించాలని.. ఇచ్చిన హామీలు నెరవేర్చాలని నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక తహసీల్దార్ శ్రీ చరణ్‌కు వినతి పత్రం అందజేశారు. స్టేట్ బూత్ కమిటీ వింగ్ జాయింట్ సెక్రటరీ పులికం కోటిరెడ్డి, స్టేట్ పబ్లిసిటీ వింగ్ జాయింట్ సెక్రటరీ కె. అంకారావు పాల్గొన్నారు.

రెడ్ బుక్ పాలన సహించం

తహసీల్దార్ కార్యాలయం బయట నియోజకవర్గ సమన్వయకర్త చిన హనిమి రెడ్డి మాట్లాడుతూ ఈ రెడ్‌బుక్ పాలనేమిటో లోకేశే చెప్పాలన్నారు. ఈ ప్రభుత్వ హయాంలో నాయకులపై వేధింపులు పెరిగిపోయాయని, ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. గతంలో వైఎస్సార్‌సీపీ ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేర్చినా, కూటమి నాయకుల మాయ మాటలు నమ్మి ఏదో చేస్తారని ఓటు వేస్తే తగిన శాస్తి చేశారన్నారు. రాబోయే ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి పది శాతం ఓట్లు కూడా రావన్నారు. నేటి పరిస్థితి చూస్తే ప్రజలే తిరగబడినట్లు ఉందని.. స్వచ్ఛందంగా ఇంతమంది రావడమే దానికి నిదర్శనమన్నారు.

పోలీసు బందోబస్తు..

శాంతి యుత ర్యాలీ వెంట, ముందు వైపున పోలీసులు నడిచారు. తహసీల్దార్ కార్యాలయం వీధిలోకి ప్రవేశించే రోడ్డు మొదట్లో ర్యాలీని నాయకులను, కార్యకర్తలను అడ్డుకుని, పదిమందిని మాత్రమే తహసీల్దార్ కార్యాలయంలోకి అనుమతించారు. శాంతియుత ర్యాలీ చేసిన నాయకులు, ప్రజల పట్ల కూటమి ప్రభుత్వం పోలీసు పహారా గమనించిన.. పలువురు ముక్కున వేలేసుకున్నారు. ఈ పరిస్థితి గతంలోని ఏ ప్రభుత్వ హయాంలోనూ చూడలేదని విస్తుపోయారు. కూటమి ప్రభుత్వం ప్రజల నిరసన స్వరాన్ని విని తట్టుకోలేకపోతోందనే విమ్మలు వినిపించాయి. అయితే నాయకులు, కార్యకర్తలు ఎక్కడా బెదరకుండా, శాంతి యుత ర్యాలీ చేయడంతో విజయవంతం అయింది. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జ్యోతి హనుమంతరావు, రైతు విభాగం అధ్యక్షుడు ఈదా శ్రీనివాసరెడ్డి, సంతమాగులూరు మండల జెడ్పీటీసీ అడవి శ్రీనివాసరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు కాకాని రాధాకృష్ణమూర్తి, బల్లికురవ, సంతమాగులూరు, జె. పంగులూరు, కొరిశపాడు మండలాల కన్వీనర్లు డి. కృష్ణబాబు, వూట్ల నాగేశ్వరరావు, రావూరి శ్రీను, పాలపర్తి శ్రీధర్, ఐదు మండలాల నాయకులు, మహిళా నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు



చీరాలలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

- ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం వైఫల్యం
- ప్రజలను వెన్నుపోటు పొడిచిన ప్రభుత్వంపై అన్నింటా నిరసన

చీరాల అర్బన్: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తయి ఏ వర్గానికీ న్యాయం చేయలేదని, వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు అంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన గళం విప్పారు. ఎన్నికల ముందుకు ప్రజలను తమ వైపు తిప్పుకుని ఓట్లు దండుకునేందుకు అమలు హామీలు ఇచ్చి అధికారం చేపట్టి ఏడాది అవుతున్నా ఇచ్చిన హామీలపై నిస్సిగ్గుగా దాటవేత ధోరణి అవలంబిస్తున్న కూటమి ప్రభుత్వం తీరు చూస్తే ప్రజలను వెన్నుపోటు పొడవడమేనని పేర్కొన్నారు. బుధవారం వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమాన్ని చీరాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ ఆదేశాల మేరకు పార్టీ నాయకులు స్థానిక గడియార స్తంభం సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, పట్టణ పార్టీ అధ్యక్షుడు యాతం మేరిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు అమలు కాని ఎన్నో హామీలను ప్రజలకు చెప్పి అధికారం చేపట్టిందన్నారు. సంవత్సర కాలం పూర్తవుతున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. హామీలను అమలు చేయాలని ప్రశ్నిస్తే అక్రమ కేసులు, అరెస్టులతో రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ వైఎస్సార్‌సీపీ నేతలు, నాయకులపై కేసులు బనాయించి అక్రమ అరెస్టుల పర్వానికి తెరతీస్తున్నారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అరాచక పాలన సాగిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఏమైపోతే తమకేంటని.. అధికారంలోకి వచ్చాము, మరలా ఎన్నికలు వచ్చినప్పుడు ఆలోచిద్దామనే ధోరణిలో చంద్రబాబు ప్రభుత్వం ఉందన్నారు. అక్రమ కేసులతో కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో ఊదరగొట్టిన కూటమి నేతలు అధికారంలోకి వచ్చిన తర్వాత పథకాల అమలుపై మీనమేషాలు లెక్కిస్తున్నారన్నారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, నిరుద్యోగ భృతి వంటి పథకాల అందిస్తామని చెప్పి గద్దెనెక్కారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో ఏడాదిగా అమలు చేస్తానన్న ఒక్క పథకం రాకపోవడంతో ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అమలు చేసిన పథకాలకు పేర్లు మార్చారే తప్ప సాధించిందేమి లేదని ఎద్దేవా చేశారు. ప్రస్తుత ప్రభుత్వం రేషన్ బియ్యం ఇంటికి వద్దకు తీసుకువచ్చే రేషన్ బండ్ల తీసివేశారన్నారు. సంవత్సర కాలంలో ప్రజలకు ఏం చేశామో చెప్పాలి గాని వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై వ్యాఖ్యలు చేయడంతోనే సరిపెట్టడం తగదన్నారు. నిరుద్యోగులకు ఎటువంటి చిన్న రిక్రూట్‌మెంట్ కూడా పెట్టలేదని, రైతుల కన్నీటి గోడు కూడా వినలేని ప్రభుత్వమని విమర్శించారు. ఆరోగ్యశ్రీ పోయింది, మెడికల్ కాలేజీలు పోయాయి ఇవన్నీ ప్రస్తుత ప్రభుత్వం గుర్తుపెట్టుకోవాలన్నారు. గత ప్రభుత్వంలో నాడు–నేడు క్రింద ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి నాణ్యమైన విద్యనందించామన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంకు చేరుకుని డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు వాసిమళ్ళ వాసు, మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు బత్తుల అనిల్, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్ కబీర్, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు చీమకుర్తి బాలకృష్ణ, మండల అధ్యక్షుడు ఆసాది అంకాలరెడ్డి, అద్దంకిరెడ్డి, కావూరి రమణారెడ్డి, వేటపాలెం మండల అధ్యక్షులు సాధు రాఘవ, బొడ్డు సుబ్బారావు, వి.శ్రీనివాసరెడ్డి, బుర్ల సాంబశివరావు, పార్టీ నాయకురాలు సీతా మహాలక్ష్మి, వాసిమళ్ళ శ్రీను, సలగల అమృతరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



డీటీకి వినతిపత్రం అందిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



తహసీల్దార్ కార్యాలయం వద్ద మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

భారీగా వెన్నుపోటు దినం ర్యాలీ

- ఎన్నికల హామీలు అమలు చేయాలంటూ నిరసన ర్యాలీ
- నాయకులు, కార్యకర్తల నినాదాలతో దద్దరిల్లిన పర్చూరు
- నియోజక వర్గం నలుమూలల నుంచి హాజరైన నాయకులు, కార్యకర్తలు



ర్యాలీ అనంతరం మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ గాదె మధుసూదన రెడ్డి

పర్చూరు(చినగంజాం): వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహనరెడ్డి ఆదేశాల మేరకు ఆయన పిలుపు మేరకు బాపట్ల జిల్లా పర్చూరు నియోజక వర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ గాదె మధుసూదనరెడ్డి ఆధ్వర్యంలో పర్చూరులో బుధవారం భారీ వెన్నుపోటు దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలంటూ కార్యకర్తల నినాదాలతో బొమ్మల సెంటర్ నుంచి పర్చూరు తహసీల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. వైఎస్సార్ సీపీ జెండాలు ధరించిన నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలతో పర్చూరు రోడ్లు నిండి పోయాయి. వెన్నుపోటు దినోత్సవ ర్యాలీలో పాల్గొనేందుకు నియోజక వర్గంలోని ఆరు మండలాలోని గ్రామాల నుంచి వందల సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు, రైతులు తరలి వచ్చారు. పర్చూరు వ్యవసాయ మార్కెట్ యార్డు నుంచి బైక్ ర్యాలీతో ప్రారంభమైన నిరసన ర్యాలీలో వందల సంఖ్యలో ద్విచక్ర వాహన దారులు పాల్గొనగా స్థానిక బొమ్మల సెంటర్ వద్దకు చేరుకుంది. అనంతరం బొమ్మల సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి, అంబేద్కర్ విగ్రహానికి ఇన్‌చార్జ్ గాదె మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అక్కడి నుంచి ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయం వరకు చంద్రబాబు మోసపూరిత హామీలు స్వస్తి చెప్పి రాష్ట్ర ప్రజలకు మేలు చేసే పథకాలను అమలు చేయాలంటూ నినాదాలు చేస్తూ ర్యాలీని కొనసాగించారు. నాయకులు, కార్యకర్తల నినాదాలతో పర్చూరు దద్దరిల్లి పోయింది. సుమారు రెండు కిలోమీటర్లు వరకు సాగిన నిరసన ర్యాలీ సుమారు 1000 మందికి పైగా నియోజక వర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పార్టీ శ్రేణులతో ఇన్‌చార్జ్ తహసీల్దార్ కార్యాలయం వరకు వెళ్ళి డిప్యూటీ తహసీల్దార్ సంధ్యారాణికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్చూరు నియోజక వర్గ పరిధిలోని ఆరు మండలాల పార్టీ కన్వీనర్‌లు కఠారి అప్పారావు, చిన్ని పూర్ణారావు, మున్నం నాగేశ్వరరెడ్డి, జంపని వీరయ్య చౌదరి, రావూరి వేణు, జువ్వా శివరాం ప్రసాద్, రాష్ట్ర ఎస్సీసెల్ కార్యదర్శి పాలెపోగు రాంబాబు, భవనం శ్రీనివాసరెడ్డి, కొల్లా వెంకటరావు, కారంచేడు ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు, జిల్లా అధికార ప్రతినిధి బండారు ప్రభాకరరావు, పఠాన్ కాలేషా వలి, దాసరి వెంకటరావు, కోట శ్రీనివాసరావు, జూపూడి రోశయ్య, గేరా స్వరాజ్ కుమార్, మాచవరపు రవికుమార్, కూరకుల ఇస్సాక్, బిల్లాలి డేవిడ్ , గాజుల రమేష్,సోషల్ మీడియా వారియర్స్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం హామీలు నిలబెట్టుకోవాలి

పర్చూరు(చినగంజాం): ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టు కోవాలని వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ గాదె మధుసూదనరెడ్డి డిమాండ్ చేశారు. పర్చూరులో చేపట్టిన వెన్నుపోటు దినం కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు ప్రజలకు ఎన్నో వాగ్దానాలను చేశారని ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కాలం పూర్తిచేసుకున్నప్పటికీ ఏ ఒక్కటి కూడా అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కూటమి పాలనలో నాయకుల అవినీతికి అంతం లేకుండా పోయిందని, మద్యం, రేషన్, ఇసుక తదితర అంశాలకు సంబంధించి అనేక అవకతవకలు రాష్ట్రంలో చోటు చేసుకుంటున్నాయన్నారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర రైతుల పక్షాన, ప్రజల పక్షాన పోరాడుతుందని స్పష్టం చేశారు. మార్క్‌ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు చేస్తామంటున్నారని అది కూడా తమ నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి రోడ్డెక్కిన తరువాత గాని చర్యలు తీసుకోవడం మొదలు పెట్టారని ధ్వజమెత్తారు. మొత్తం 84 వేల మెట్రిక్ టన్నులు పొగాకు దిగుబడి వస్తే ఇప్పటి వరకు 24 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేస్తోందని.. మిగిలిన 60 వేల టన్నుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. రైతుభరోసా, ఆడబిడ్డ నిధి, ఉచిత బస్సు, నిరుద్యోగ భృతి, ఆడ బిడ్డలకు రూ. 1500లు నగదు, సూపర్ సిక్స్, ఆడబిడ్డలకు రూ. 18000 వంటి హామీలతో ప్రజలను మభ్యపెట్టి మోసగించి అధికారంలోకి వచ్చారని విమర్శించారు. గత ప్రభుత్వంలో పార్టీలకతీతంగా లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా నగదు చేరిందని గుర్తు చేశారు. నియోజక వర్గ పరిధిలోని ఆరు మండలాల పార్టీ కన్వీనర్‌లు, సీనియర్ పార్టీ నాయకులు కొల్లా వెంకటరావు, భవనం శ్రీనివాసరెడ్డి, పాలెపోగు రాంబాబు, గేరా స్వరాజ్ కుమార్, నీరుకట్టు వాసుబాబు, దండా చౌదరి, జి. రవిచందర్, మాచవరపు రవికుమార్, కుమ్మరి చందు, బాబు నాయక్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



డీటీ సంధ్యారాణికి వినతి పత్రం అందజేస్తున్న గాదె, ఇతర నాయకులు

దగ్గు ఉంటే టీబీ పరీక్షలు చేయించుకోండి



గవినివారిపాలెంలో అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య, ఆశ, క్షయవ్యాధి నిర్మూలన సిబ్బంది

చీరాల రూరల్: క్షయ అంటు వ్యాధని ఒకరి నుంచి మరొకరికి వ్యాధిసోకే అవకాశాలు ఉంటాయని, రెండు వారాలకు మించి దగ్గు వస్తున్నట్లయితే పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ శ్రీదేవి సూచించారు. చీరాల టీబీ యూనిట్ ఆధ్వర్యంలో క్షయవ్యాధి 100 రోజుల ముక్తి భారత్ అవగాహన కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని గవినివారిపాలెం, ఈపురుపాలెం పీహెచ్‌సీల పరిధిలోని గ్రామాల్లో క్షయవ్యాధి నివారణపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీదేవి మాట్లాడారు. క్షయవ్యాధి ఉన్నవారు దగ్గినా, తుమ్మినా వారి నుంచి వచ్చే తుంపర్ల వలన ఇతరులకు వ్యాధిసోకే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. రెండు వారాలకు మించి దగ్గు, రెండు వారాలకు మించి జ్వరం వస్తున్నా, పోషకాహార లోపం ఉన్నవారు, క్షయవ్యాధి కలిగిన కుటుంబ సభ్యులు, ఆర్‌టీపీసీఆర్–క్లో పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. వైద్యుల సలహాల మేరకు డాట్ పద్ధతిలో మందులు వాడుకుంటూ మంచి పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. క్షయవ్యాధి నిర్మూలన సిబ్బంది కె. శ్రీలక్ష్మి మాట్లాడుతూ ముక్తి భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లా అధికారి సాధిక్ మహమ్మద్ పర్యవేక్షణలో జాయింట్ డైరెక్టర్ రమేష్ ఆదేశాల మేరకు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఏఎన్ఎం జె. మాధవి, డి. రూబీరాణి, జి. సుజాత, సి.హెచ్. నాగజ్యోతి, ఎం. రత్నకుమారి, సచివాలయం సిబ్బంది, 104 సిబ్బంది పాల్గొన్నారు.

ఆవు, దూడలను వధిస్తే చర్యలు



సూచనలందిస్తున్న ఆర్డీఓ చంద్రశేఖర నాయుడు

చీరాల టౌన్: ఈనెల 7 తేదీ బక్రీద్ పండగ పురస్కరించుకుని ఆవులు, దూడలను వధిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని చీరాల ఆర్డీఓ తూమాటి చంద్రశేఖర నాయుడు తెలిపారు. బుధవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో పోలీస్, రెవెన్యూ, పశుసంవర్ధక శాఖ, ముస్లిం పెద్దలు, రాజకీయ పార్టీల నాయకులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. చీరాల డీఎస్పీ మొయిన్, తహసీల్దార్ కె.గోపికృష్ణ, తహసీల్దార్ పి.పార్వతి, ఒన్‌టౌన్ సీఐ ఎస్.సుబ్బారావు, పలుశాఖల అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఆర్డీవో చంద్రశేఖర నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు బక్రీద్ పండగ రోజు మున్సిపాలిటీ, మండల గ్రామాల్లో ఎక్కడా కూడా పశువులు, ఆవులు, దూడలను వికృతంగా వధించడం నేరమన్నారు. మత పరమైన విద్వేషాలు, రాగద్వేషాలు లేకుండా పండగ ప్రశాంత వాతావరణంలో జరుపుకునే ముస్లిం పెద్దలు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఫ్యాన్సీ దుకాణం దగ్ధం

మేదరమెట్ల: విద్యుత్ షార్టు సర్క్యూట్‌తో ఫ్యాన్సీ దుకాణం దగ్ధమైన సంఘటన మండలంలోని మేదరమెట్లలో మంగళవారం అర్ధరాత్రి జరిగింది. గ్రామానికి చెందిన పులి వాసు మేదరమెట్లలో ఫ్యాన్సీ దుకాణం నడుపుతుంటాడు. ఈ క్రమంలో ఒక్కసారిగా దుకాణంలో మంటలు చెలరేగడంతో ఫైర్ స్టేషన్‌కు ఫోన్ చేశారు. సిబ్బంది హుటాహుటిన అక్కడికి వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. అయితే అప్పటికే దుకాణంలోని రూ.30 లక్షల సరుకు మంటలో కాలిపోయినట్లు

చదువుతో పాటు ఆటపాటల్లో రాణించాలి



కారంచేడులో కథల పుస్తకాలు చదువుతున్న చిన్నారులు

కారంచేడు: చిన్నతనం నుంచే విద్యార్థులు చదువులతో పాటు వేసవి సెలవుల్లో చక్కగా ఆటలు, పాటలు, వివిధ రకాల పోటీల్లో రాణించాలని గ్రంథపాలకులు ఎం. నాగయ్య వెల్లడించారు. కారంచేడులోని రెండు చెరువుల సెంటర్ వద్ద ఉన్న ప్రభుత్వ గ్రంథాలయంలో విద్యార్థులకు వేసవి తరగతులు నిర్వహించారు. వీటిలో కథలు, చరిత్రలు చెప్పడంతో పాటు, వివిధ రకాల ఆటల పోటీలు, వ్యాసరచన, వక్తృత్వ పోటీలను కూడా నిర్వహించారు.